APTEL/2008/28200

## చేవెళ్ల మ్యానిఫెస్టో రిలీజ్

హైదరాబాద్, ఏప్రిల్ 26 : చేవెళ్ల లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా.. ఆయన చేవెళ్ల ప్రాంతానికి ప్రత్యేకంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి శుక్రవారం విడుదల చేశారు. తనను గెలిపించడం ద్వారా.. నియోజకవర్గ ప్రజలకు రాబోయే ఐదేళ్లలో చేయనున్న పనులను సంకల్ప పత్రం పేరిట ప్రజల ముందుకు తీసుకొచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం అజీజ్ నగర్?లోని బీజేపీ కార్యాలయంలో ఆయన ఈ సంకల్ప పత్రాన్ని మీడియాకు వివరించారు. చేవెళ్లను దేశంలో అత్యుత్తమ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం ఈ సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు.



# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

## ఈటల అన్నా.. మల్కాజ్‌గిరిలో నువ్వే గెలుస్తున్నావ్

బీఆర్‌ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. సొంత పార్టీని ఇబ్బంది పెట్టేలా మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, మాజీ మంత్రి మల్లారెడ్డి ఓ శుభకార్యంలో ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మల్కాజిగిరిలో ఈటలదే విజయం అంటూ జోస్యం చెప్పారు. అన్నా.. నువ్వే గెలుస్తున్నావ్ అంటూ ఈటల రాజేందర్‌ను ఆయన కౌగిలించుకున్నారు. అడిగి మరీ ఈటలతో మల్లారెడ్డి ఫోటోలు, వీడియోలు తీయించుకున్నారు. దాంతో తెలంగాణ రాజకీయాల్లో మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. మేడ్చల్ పార్లమెంట్ పరిధిలో ఓ వివాహ వేడుకకు ఈటల రాజేందర్, మల్లారెడ్డి హాజరయ్యారు. ఆ ఫంక్షన్ హాలులో ఈటల దగ్గరకు వెళ్లిన మల్లారెడ్డి.. అన్నా అంటూ పలకరించారు.

సంపుటి: 16 సంచిక : 01 కరీంనగర్ శనివారం, ఏప్రిల్ 27, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## తెలంగాణలో మరో ఎమ్మెల్సీ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్




తెలంగాణలో మరో ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఖమ్మం-వరంగల్-నల్గొండ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఈసీ విడుదల చేసింది. మే 2న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మే 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మే 10న నామినేషన్ల పరిశీలిస్తారు. ఇక మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. తెలంగాణలో మరో ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఖమ్మం-వరంగల్-నల్గొండ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఈసీ విడుదల చేసింది. మే 2న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మే 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మే 10న నామినేషన్ల పరిశీలిస్తారు. ఇక మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఇక, జూన్ 5న ఫలితాలను వెల్లడించనుంది ఈసీ. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి గత ఏడాదిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ పదవిలో ఆరేళ్ల పాటు కొనసాగాల్సి ఉ ండగా.. ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు పల్లా. మండలిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కావడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. 2021 మార్చి 14న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. 76 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ పడ్డారు.

## దూకుడు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి



మాటకు మాట.. విమర్శకు ప్రతివిమర్శ.. ఎత్తుకు పైఎత్తుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దూసుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కనీసం 12 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తు అభ్యర్థుల కోసం ప్రచారం చేయడమే కాకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతులవు తున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. వాటికి ముఖ్యమంత్రి కూడా ధీటుగా సమాధానం ఇస్తున్నారన్న అభిప్రాయం సర్వత్రా కలుగుతోంది. ఆ పార్టీ నాయకులు విసిరే సవాళ్లను కూడా ముఖ్యమంత్రి స్వీకరిస్తుండడం గమనార్హం. ఉదాహరణకు, ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామని ఇటీవల సీఎం చేసిన ప్రకటన క్రమంలో.. ఆలోగా రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాలు చేశారు. ఆ సవాలును స్వీకరించిన రేవంత్ రెడ్డి.. రాజీనామా పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. చివరికి శు క్రవారం నాడు హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్ద తన రాజీనామా పత్రాన్ని ప్రదర్శించారు. మరోవైపు, బీజేపీపై కూడా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ దాడికి వెనుకాడడం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాలను సైతం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముస్లీం రిజర్వేషన్లను తొలగిస్తామని సిద్దిపేటలో అమిత్ షా చేసిన ప్రకటనను సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా తిప్పికొట్టారు. బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించి.. ఆ పార్టీని ఇరుకున పెట్టారు. అంతేకాకుండా, బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని అభివర్ణించడమే కాకుండా ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలో దోచుకోడానికి బీజేపీ కీలక నేతలు వస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో గత పదేళ్ల బీజేపీ పాలనలో తప్పిదాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలు, తెలంగాణకు ఏమి చేయకపోవడాన్ని ఎత్తిచూపుతూ బీజేపీపై చార్జిషీటు కూడా విడుదల చేశారు. రాజకీయంగా ఏ పార్టీ అయినా, ఏ నాయకుడైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదన్న సంకేతాన్ని రేవంత్ రెడ్డి పంపిస్తున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. విమర్శలు, ఆరోపణలకు గట్టిగా సమాధానం చెప్పకపోతే ఎన్నికల సమయంలో పార్టీ నష్టపోయే అవకాశాలు ఉంటాయని సీఎం భావిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అందువల్ల ఇతర పార్టీలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పంకొట్టే విషయంలో పార్టీ నాయకులకు కూడా రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.

## మోదీలో టెన్షన్ కనిపిస్తోంది, స్టేజిపై కన్నీళ్లు కూడా పెట్టుకోవచ్చు: రాహుల్



బిజాపూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. కర్ణాటకలో శుక్రవారం రెండో విడత పోలింగ్‌లో భాగంగా 14 సీట్లకు పోలింగ్ జరుగుతోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో రిటైర్డ్ ఐజీ ప్రమేయం
## సీపీ సంచలన విషయాలు



ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు సమాజం మొత్తానికి హాని కలిగించేలా ప్రవర్తించారన్నారు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ టాపింగ్ కేసులో నలుగురు అరెస్ట్ అయ్యారు. ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధా కిషన్ రావులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణకు వచ్చిన వీరు ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు సమాజం మొత్తానికి హాని కలిగించేలా ప్రవర్తించారన్నారు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ టాపింగ్ కేసులో నలుగురు అరెస్ట్ అయ్యారు. ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధా కిషన్ రావులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణకు వచ్చిన వీరు ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారని పోలీస్ కమిషనర్ తెలిపారు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే వీరిని అరెస్టు చేసినట్టు స్పష్టం చేశారు. త్వరలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐజి ప్రస్తుతం హైదరాబాదులో లేరని, ఆయన ఎక్కడున్నా సరే త్వరలో రప్పించే ప్రయత్నం చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రిటైర్డ్ ఐజిపై ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఆ ప్రక్రియ సైతం జరుగుతుందని చెప్పారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం అన్ని కేసుల లాగా కాదని అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంపై అరడజన్ ప్రెస్‌నోట్‌లు ఇచ్చామని, ప్రస్తుతం ఈ కేసు గురించి లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని నిందితులు ఎవరైనా సరే తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. రెడ్ కార్నర్ నోటీసు అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కొంతమంది ఇప్పటికే రెడ్ కార్నర్ నోటిస్ ఇచ్చారని ప్రచారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అలా ప్రచారం చేస్తే నిందితులు అలర్ట్ అయ్యి రెమెడీస్?ను కనుగొనే అవకాశం ఉందని శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సరైన సమయంలో ప్రెస్ మీట్ పెట్టి అన్ని వివరాలు వెల్లడిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు అరెస్టు అయ్యారు. ప్రస్తుతం నాంపల్లి కోర్టులో ఈ నలుగురు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. వీరిపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు సైతం పోలీసులు నమోదు చేశారు. దీనిపై నాంపల్లి కోర్టులో ఇప్పటికే మెమో దాఖాలు చేశారు. ఐటీ ఆక్ట్ సెక్షన్ 66ను నలుగురు నిందితులకు అటాచ్ చేశారు. ఈ సెక్షన్ కనుక రుజువైతే జీవిత ఖైదీగా శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.

## వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు
## వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : ఈవీఎమ్, వీవీప్యాట్‌లపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. వీటిపై దాఖలైన అన్ని పిటిషన్‌లను తిరస్కరించింది. వీవీప్యాట్‌లలోని స్లిప్‌లను ఇఎంలతో 100% సరిపోల్చాలంటూ వేసిన పిటిషన్‌లను కొట్టివేసింది. పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్విహించాలన్న పిటిషన్‌నీ తిరస్కరించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఇద్దరూ వేరువేరుగా ఈ పిటిషన్‌లపై తీర్పునిచ్చారు. తోపాటు మరో ఇద్దరు వేసిన పిటిషన్‌లను బుట్టదాఖలు చేసింది. ఇదే సమయంలో ఎన్నికల సంఘానికి కీలక సూచనలు చేసింది. ఇఎంలో పార్టీ గుర్తుల్ని లోడ్ చేసిన తరవాత సింబల్ లోడింగ్ యూనిట్‌ని సీల్ చేయాలని వెల్లడించింది. వాటిని కంటెయినర్లలో భద్రపరచాలని తెలిపింది. అభ్యర్థులు లేదా వాళ్ల ప్రతినిధులు ఆ సీల్‌పై సంతకం పెట్టాలని సూచించింది. ఈ సింబల్ లోడింగ్ యూనిట్స్ ఉన్న కంటెయినర్స్‌ని స్టోర్‌రూమ్‌లో ఈవీఎమ్‌లతో పాటు భద్రపరచాలని వెల్లడించింది. ఫలితాలు విడుదలైన తరవాత కనీసం 45 రోజుల పాటు ఉంచాలని తెలిపింది. సాధారణంగా ఎన్నికల ఫలితాలు విడుదలైన తరవాత ఈవీఎమ్‌లలోని మెమరీ సెమీకంట్రోలర్స్‌ని కాల్చేస్తారు. వీటిని మరోసారి ఇంజనీర్ల బృందం ప్రత్యేకంగా వెరిఫై చేయాలని సూచించింది. ఈవీఎమ్‌లు తయారు చేసిన కంపెనీలకు చెందిన ఇంజనీర్లే ఈ పని చేయాలని స్పష్టం చేసింది. ఇద్దరు లేదా ముగ్గురు



అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఈ ప్రక్రియ చేపట్టొచ్చని స్పష్టం చేసింది. ఫలితాలు విడుదలైన వారం రోజుల్లోగా ఇలా రిక్వెస్ట్ పెట్టుకునే వెసులుబాటు కల్పించాలని సూచించింది."ఓ వ్యవస్థను గుడ్డిగా విమర్శించడం వల్ల అనవసరపు అనుమానాలు పెంచినట్టు అవు తుంది. విమర్శలు కూడా అర్థవంతంగా ఉండాలి. ప్రజాస్వామ్యం అంటేనే నమ్మకం. ఆ నమ్మకాన్ని వమ్ము చేసేలా వ్యవహరించ కూడదు. వ్యవస్థపై నమ్మకం ఉంచి ప్రజాస్వామ్యాన్ని మనమే కలిసికట్టుగా బలోపేతం చేయాలి" ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుని దాన్ని కట్టడి చేయలేమని ఇప్పటికే సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఎన్నికల సంఘం ఎలా నడుచుకోవాలో నియంత్రించే అధికారం తమకు లేదని స్పష్టం చేసింది. అసలు ఈసీ పని తీరుపై అనుమానం వ్యక్తం చేయడమే విడ్డూరంగా ఉందని అసహనం వ్యక్తం చేసింది.

## రుణమాఫీ చేసి తీరుతాం...
## హరీష్ రాజీనామా రెడీగా పెట్టుకో

హైదరాబాద్, ఏప్రిల్ 26: మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రానుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారిన ట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. "హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం.

## టెట్ పై మళ్లీ గందరగోళం

హైదరాబాద్, ఏప్రిల్ 26 : తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన తేదీలు కూడా ఇప్పటికే విద్యాశాఖ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు జరగనున్నాయి. ఈసారి ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ పేర్కొంది. ఇక జూన్ 12న టెట్ 2024 ఫలితాలు కూడా ప్రకటిస్తామని షెడ్యూల్‌లో పేర్కొంది. దీంతో నిరుద్యోగులు టెట్ ప్రిపరేషన్‌లో మునిగిపోయారు. అయితే సార్వత్రిక ఎన్నికల గండం గడిచినా.. మ్మెల్సీ ఉప ఎన్నిక ప్రభావం టెట్ పరీక్షపై పడుతుందేమోనని పలువురు ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా రాష్ట్రంలోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ గురువారం (ఏప్రిల్ 25) విడుదలైంది. మే 27న ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నట్లు షెడ్యూల్ పేర్కొంది.

## రాగల ఐదురోజులు వడగాలులు..
## బయటకు రావొద్దన్న వాతావరణ కేంద్రం..!



తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# కాంగ్రెస్ కు ఓటేసి కయ్యల పడొద్దు - బీజేపీ కి ఓటేసి మోసపోవద్దు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బిబోయినపల్లి వినోద్ కుమార్



ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పార్లమెంట్ లో కొట్లాడి కరీంనగర్ కు స్కిల్ డెవలప్ సెంటర్ తీసుకొస్థానని, కాంగ్రెస్ కు ఓటేసి కయ్యలో పడొద్దని...బీజేపీ కి ఓటేసి మోసపోవద్దని కాంగ్రెస్, బీజేపీ మాయలో పడితే ప్రజల బ్రతుకులు ఆగమైతరని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బిబోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గములోని ఐదేళ్లలో బండి సంజయ్ ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని...మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని...బండి సంజయ్ కి అభివృద్ధి చేయడం చేతగాక పూటకో మాట...రోజుకో వేషం వేస్తున్నాడని అన్నారు. బండి సంజయ్ అసమర్థత కారణంగానే కరీంనగర్ కు వచ్చిన ట్రిబుల్ ఐటీ ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రతి ఏటా వచ్చే నిధులు బండి సంజయ్ తెచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలోనే మనోహరబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ తెచ్చాను, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందన్నారు. కరీంనగర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం 50 కోట్లతో నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కొండగట్టు ఆలయానికి 332 ఎకరాల ఫారెస్టు భూములను అప్పగించడం జరిగిందన్నారు. బండి సంజయ్ ఎప్పుడు మతం పేరు చెప్పి రాజకీయాలు చేస్తారని...బండి సంజయ్ కి సోయి ఉంటే వేములవాడ, కొండగట్టు ఆలయాలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఎందుకు తీసుకురాలేదని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క జిల్లా పరిషత్ మీటింగ్ కు పోలేదు....చేసిన అభివృద్ధి చెప్పలేకనే బండి సంజయ్ దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు...యువత జీవితాలు నాశనం చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లు ఒక్కటయ్యాయని...ప్రజలు కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని..ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు.యాసంగి పంటకు 500ల భోనస్ ఇస్తామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని...రెండు లక్షల రైతు ఋణమాఫీ ఏమైందన్నారు. నేను 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో గన్నేరువరం మండల కేంద్రాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చెయడం జరిగిందని పేర్కొన్నారు.బెజ్జంకీ నుంచి గన్నేరువరం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గుండ్లపల్లి నుంచి గన్నేరువరం మీదుగా పొత్తూరు వరకు 72.కోట్ల రూపాయలు మంజూరి చేయించి డబుల్ రోడ్డు ప్రారంభించిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పనులు సాగనివ్వడం లేదన్నారు. కరీంనగర్ లో ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓటమి చెందిన బండి సంజయ్ కి ఎంపీ పదవి ఏమైనా పునరావాస కేంద్రమా...బండి సంజయ్ కి పదవి మీద ధ్యాస తప్ప ప్రజల సంక్షేమంపై లేదన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పదేళ్ళలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి...పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి...మోడీ హయాంలో ప్రజల నడ్డి విరిచి ఆధాని..అంబాణీలకు దోచి పెడుతున్నారు.

# తోటి మహిళగా మహిళలంతా తోడుగా నిలవండి



కూకట్పల్లి,ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : మల్కాజిగిరి జనరల్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ గా ఒక మహిళ అయిన తనకు అవకాశం ఇచ్చిందని అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని అన్నారు. శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని 117 మోతినగర్ సేవాభారతి ఆధ్వర్యంలో మహిళలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఒక మహిళగా తోటి మహిళలంతా తనకు తోడుగా నిలవాలని కోరారు. తను గెలిస్తే మహిళలకు నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలకు స్వయం ఉపాధి, ఉద్యోగ కల్పనకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ లో మహిళల సమస్యలను ప్రశ్నించే గొంతున్నావుతానని అన్నారు. మహిళలంతా ఎక్కడికక్కడ సామాజిక బాధ్యతగా తోట మహిళగా తన గెలుపునకు పనిచేస్తే మీ సమస్యల తీర్చడానికి నేను 5 ఏళ్ళు పనిచేస్థాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ భారతి అధ్యక్షురాలు సరోజిని భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్, నియోజవర్గ సీనియర్ నాయకులు, ఎన్నిక ఇంఛార్జీలు శేరి సతీష్ రెడ్డి, భరత్ రెడ్డి, రాజు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కాజీపేటలో డివిజన్లో గడపగడప ప్రచారం



ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాజీపేట లోని 47,62,63 డివిజన్ లలో శుక్రవారం గడప,గడప కు ప్రచారం నిర్వహించిన భారత రాష్ట్ర సమితి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఈ సందర్భంగా మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మీడియా తో మాట్లాడుతూ గడప,గడప కు ప్రచారం చేస్తుంటే ప్రజల నుండి అపారమైన స్పందన లభించింది మహిళలు మంగళ హారతులతో మాకు స్వాగతం పలికారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు వ్యతిరేకత ఏర్పడింది. ప్రతి కార్యకర్త చాలా కసితో ఉన్నారు తప్పకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆరెస్ పార్టీ నీ గెలిపిస్థాము భారత రాష్ట్ర సమితి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యింది. కాజీపేట లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నీ ఏర్పాటు చేస్తామని చెప్పి విస్మరించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పార్లమెంట్ లో మన ఘలాన్ని వినిపించడానికి కెసిఆర్ గారు నాకు ఎంపీ అభ్యర్థి గా అవకాశం కల్పించారు నన్ను ఎంపీ గా గెలిపించండి వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఉన్న సమస్యలను పార్లమెంట్ లో వినిపించడానికి నాకు ఒక్క అవకాశం కల్పించండి. బీజేపీ పార్టీ కేంద్రం లో అధికారం లోకి వచ్చినప్పటి నుండి వరంగల్ కు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు బీజేపీ పార్టీ కి లేదన్నారు

# పెద్దమ్మ బోనాల పండుగలో పాల్గొన్న బిజెపి నాయకులు డాక్టర్ చే న్నమనేని వికాస్ రావు



వేములవాడ ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ వేములవాడ - మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణ మహోత్సవం మరియు బొనాల కార్యక్రమంకు హాజరైన బిజెపి నాయకులు డా. చెన్నమనేని వికాస్ పాల్గొన్నారు కుల సంఘ సభ్యులు అమ్మవారి దర్శనం అనంతరం శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంతోష్ బాబు, ముదిరాజ్ సంఘం పెద్దలు, బిజెపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండయ్య దుబాయిలో హార్ట్ స్ట్రోక్ తో చనిపోవడంతో కుటుంబాన్ని శుక్రవారం : అది



వేములవాడ ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ వేములవాడ పట్టణం సంతోష్ నగర్ కాలనీ కి చెందిన దుర్శెట్టి కొండయ్య దుబాయిలో హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిన కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులను ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా ఆదుకుంటుందని వారన్నారు.. వారి వెంట మాజీ ధర్మకర్త దురిశెట్టి అరుణ్తేజ చారి, కనికరపు రాకేష్, గంటాల ప్రకాష్, అన్నారం శ్రీనివాస్, అరుణ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలను, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 160 పోలింగ్ కేంద్రాలకు 188 పోలింగ్ బృందాలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్ , బి.గంగయ్య, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్, డీఈవో మాధవి, ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్, ఈడియం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ ను ముట్టుకోవడం మీ వల్ల కాదు -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కెసిఆర్ కు అధికారం పోగానే ప్రజలు గుర్తుకు వస్తున్నారు



ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : రేవంత్ రెడ్డి సర్కార్ ను ముట్టుకోవడం మీ వల్ల కాదని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్ల పనిచేయాలన్నారు. దేశంలో మొదటి విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజానాడి భాజపాకి వ్యతిరేకంగా ఉందని తెలిసి నరేంద్ర మోడీలో ప్రస్టేషన్కు లోనై గతంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసి ప్రధాని హెూదాను మరిచి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. ముస్లింలకి ఆస్తి పంచుతారని అనడం, తాళిబొట్లు లాక్కుంటారని బిజెపి మాట్లాడే మాటలు చూస్తే బీజేపీకి ఓడిపోతామని భయం పట్టుకుందన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్ని అమలు చేస్తానని ప్రమాణం చేసిన నరేంద్ర మోడీ భాగోద్వేగాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. జన్ దన్ ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని మోసం చేశారని, జీఎస్టీ పేరిట పేద ప్రజలను దోచుకుంటున్నారని ఎన్నికల్లో బిజెపి వారు మతాన్ని అడ్డుపెట్టుకొని గెలవాలని చూస్తుందన్నారు.. శ్రీరాముడు అందరివాడు ,ఆదర్శమూర్తి మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని మన తాత ముత్తాతల కాలం నుండి శ్రీరాముడికి కళ్యాణం చేస్తున్నామని శ్రీరాముని కొలుస్తున్నామన్నారు. త్రేతాయుగం నుండి కోలుస్తున్న శ్రీరాముడికి మొన్న స్థాపించిన బిజెపి వారికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. బిజెపి వారు రాముడి అక్షింతలతో, రాముడి పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతానని అన్నారని, అది సాధ్యం కాదని హరీష్ రావు అనే మాటలు చూస్తే వారు రైతులకు రుణమాఫీ కాకుండా చేయాలని చూస్తున్నారన్నారు. హరీష్ రావు రైతు రుణమాఫీ పై సవాల్ చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారని హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ బిజెపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.. గత పాలకులు మన ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని వేములవాడ వెనక బాటుతనానికి కారణమయ్యారని ఆరోపించారు. ఎన్నికల రాగానే నాన్ లోకల్ నాయకులు మార్నింగ్ వాక్ ల పేరిట వస్తున్నారని మన ప్రాంత ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారంతా ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి మంత్రులంతా సమన్వయంతో అప్పులకుప్పగా ఉన్న రాష్ట్రాన్ని ఒక గాడిలో పెడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు చెల్లిస్తున్నారని, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, 10 లక్షల ఆరోగ్యశ్రీని పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,500 కె సిలిండర్ ఇస్తున్నామని పేర్కొన్నారు.

# కూకట్ పల్లి కోర్ట్ కాంప్లెక్స్ లో అడ్వకేట్లను కలిసిన ఈటల రాజేందర్



హైదరాబాద్ మల్కాజ్గిరి ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : రంగారెడ్డి , మల్కాజ్ గిరి కోర్టు, కూకట్ పల్లి కోర్టులలో అడ్వకేట్లను కలిసి వారిని. సమాజంలో మంచి, చెడులు తెలుసు. ఆ లాయర్లు ఒకటే మాట అన్నారు. ప్రధాని మోదీకి మాత్రమే భారత దేశాన్ని పాలించే సత్తా ఉందని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు, దేశ రక్షణ, దేశ ప్రజల ఆత్మగౌరవం, దేశ ఆర్థికాభివృద్ధిని ఏక కాలంలో కాపాడగలిగే శక్తి ప్రధాని మోదీకి మాత్రమే ఉందన్నారు. భారత మాత ముద్దు బిడ్డ అయిన నరేంద్రమోదీని గెలిపించాలని తామందరూ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ సారి తప్పకుండా భారతీయ జనతా పార్టీకే ఓటు వేస్తామంటున్నారు. గత 23 సంవత్సరాలుగా నేను ఈ పార్లమెంటు నియోజక వర్గానికి సుపరిచితుడిని. బీఆర్ఎస్ పార్టీ మద్యాన్ని నమ్ముకున్నట్లే, కాంగ్రెస్ పార్టీ కూడా మద్యాన్ని, డబ్బుని నమ్ముకునే ఎన్నికలలో ముందుకు వెళుతోంది. అమలు చేయలేని అబద్దపు హామీలను రేవంత్ రెడ్డి ఎన్నో ఇచ్చేస్తున్నారు. ప్రజలను మోసం చేయబోతున్నారని ప్రజలు తెలుసుకున్నారు. అందుకే ప్రజలు అబ్కీ బార్ చార్సౌ పార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో నన్ను నిండుమనస్సుతో ఆశీర్వదిస్తామని హామీ ఇస్తున్నారు.

# దళిత, గిరిజన, బలహీన వర్గాల బిడ్డలారా తస్మాత్ జాగ్రత బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్ లు ఉండనే ఉండవు



రంగారెడ్డి: హైదరాబాద్ ఏప్రిల్ 26 తెలంగాణ నుండి ఫోకస్ : బీజేపీ మూడోసారి అధికారం లోకి వస్తే దేశంలో ఇప్పుడున్న రిజర్వేషనులు అన్నీ రద్దయిపోతాయని చేవెళ్ల లోక్ సభ కాంగ్రేసు అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి హెచ్చరించారు. ఆర్.ఎస్.ఎస్.ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా కాశాయ పార్టీ ఈ నిర్ణయం తీసుకోబోతోందని ఆయన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దేశంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యమానీ దళితులు, గిరిజనులు, ఇతర బడుగు బలహీన వర్గాల వారు, మహిళలు రాజ్యాంగబద్దంగా రిజర్వేషనల ఫలితాలను అనుభవిస్తున్నారని గుర్తు చేసారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే, పార్లమెంటు లో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్ లను రద్దు చేయొచ్చని బీజేపీ భావిస్తోందని తెలిపారు. అందుకే ఈసారి 400కు పైగా ఎంపీ సీట్లు సాధిస్తామంటూ ఆ పార్టీ నేతలు ఉదరగొడుతున్నారని వివరించారు. అదే జరిగి బీజేపీ బంపర్ మెజారిటీతో అధికారం లోకి వస్తే, రాజ్యాంగాన్ని మార్చటం ఖాయమనీ, దాంతో రిజర్వేషనులు ఇక మరిచి పోవాల్సిందేనని హెచ్చరించారు. అందువల్ల బీజేపీని ఎత్తి పరిస్థితుల్లోనూ ఓడించాలని రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలో చెయ్యి గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.